ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

# ప్రవాసాంధ్రులకు ఫ్లోరిడా గవర్నర్ ప్రశంసలు

షికాగో నుండి న్యూస్‌టుడే ప్రత్యేక ప్రతినిధి: అమెరికాలో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు వివిధ రంగాల్లో ముందడుగులో ఉన్నారని, అమెరికాకు వారు అందిస్తున్న సేవలు మరిచిపోలేనివని ఫ్లోరిడా గవర్నర్ చార్లీ క్రిస్ట్ వెల్లడించారు. శుక్రవారం నాడు ఒర్లాండోలో జరుగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ప్రారంభ సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవని గవర్నర్ పేర్కొన్నారు. ఇండియా ప్రపంచ దేశాల్లోని అగ్రరాజ్యాలతో సరిసమానంగా అభివృద్ధి చెందిందని, పెట్టుబడులకు సురక్షితమైనదని క్రిస్ట్ వెల్లడించారు. సినీనటుడు నందమూరి తారకరత్న ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ గజల్ కళాకారుడు గజల్ శ్రీనివాస్ రూపొందించిన స్వాగత నృత్యం ప్రేక్షకులను అలరించింది. వందేమాతరం శ్రీనివాస్, తనికెళ్ల భరణి, సాయికుమార్, శివాజీరాజా తదితరులు ప్రదర్శనలు ఇచ్చారు. నాట్స్ నిర్వాహకులు మాదాల రవి, నాదెళ్ల రణకుమార్, అప్పసాని శ్రీధర్ తదితరుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.